జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 15 | జూన్ | 2025 ◆ పేజీలు : 4



# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



**భద్రాచలం, జూన్ 14(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని నల్గొండ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలైన శ్రీలక్ష్మి తాయారు,

మిగతా 2 లో...

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




## రైతు నేస్తం కార్యక్రమానికి
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 14, ప్రజాజ్యోతి:** ఈ నెల 16 న సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. అదే రోజు మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు ,ఆడియో , వీడియోలో ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరి చూసుకోవాలని, ఏవైనా సమస్యలు

మిగతా 2 లో...

# జర్నలిస్టు నాయకునికి.. అభినందనల వెల్లువ

### ఘనంగా ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక..



**భద్రాద్రి కొత్తగూడెం..**
టియుడబ్ల్యూజే(ఐజెయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి ఇమంది ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉదయ్ కుమార్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజా సేవకు సైతం శ్రీకారం చుట్టిన ఉదయ్ కుమార్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని వక్తలు మాట్లాడారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టులందరి

మిగతా 2 లో...



# ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలి

- ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలంగాణ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

**బూర్గంపహాడ్, జూన్ 14 ప్రజాజ్యోతి:** ప్రజలకి వైద్య సేవలు సంపూర్ణంగా అందించాలని , ప్రాథమిక వైద్య సేవలు ప్రతి మారుమూల గిరిజన పల్లెలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సదుపాయాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

మిగతా 2 లో...



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

(మొదటి పేజీ తరువాయి...)
శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వి రమణ ,దాసంబాబు ,జరుపుల శ్రీను ,శ్రీనివాస్ ,తన్నీరు శ్రీనివాస్ ,నాగులు , దనుకొండ శ్రీనివాస్ ,భూక్యా సైదులు ,ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

## జర్నలిస్టు నాయకునికి.. అభినందనల వెల్లువ



(మొదటి పేజీ తరువాయి...)
సమక్షంలో ఉదయ్ కుమార్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, ఐజేయు జిల్లా కార్యవర్గం, యూనియన్ సభ్యులు ఇతర జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ వారి సభ్యులు సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్ అన్ని మండలాల నుంచి సీనియర్ పాత్రికేయులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సైతం ఆత్మీయ విందుకు హాజరై ఉదయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలోనే దేశం సుభిక్షం



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 14, ప్రజా జ్యోతి:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉందని బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనపై శనివారం పాల్వంచలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పోలిశెట్టి మాట్లాడుతూ ప్రధాని మోడీ అన్ని రకాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుండడంతో దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు ,మోడీ పాలనలో దేశంలోని 4 కోట్ల పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టారని, 81 కోట్ల కుటుంబాలకు రేషన్ బియ్యం అందించడం, 55 కోట్ల ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద వైద్య సేవలు, పి ఎం కిసాన్ పథకం క్రింద రైతులకు 3.7 లక్షల కోట్లు లబ్ది చేకూర్చాలని , ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన పథకం క్రింద 1.75 లక్ష కోట్లు మంజూరు చేయడం జరి

## ▪ పొనిశెట్టి వెంకటేశ్వర్లు

గిందన్నారు, అదేవిధంగా రైతులకు (మద్దతు ధర ఎం ఎస్ పి 150శాతం పెంచారని, 490 కొత్త యూనివర్సిటీలు,8100 కొత్త కాలేజిలు మంజూరు చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు ,1.6 కోట్ల యువతకు యుగ నైపుణ్యాలు అందించారని, దేశం అంతట 1.6 లక్షల స్టార్టప్ లు పెట్టారని, 74 ఉండే విమానాశ్రయాలు 160 కి పెంచడం జరిగిందన్నారు, ప్రపంచం లోనే 4 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దారన్నారు, ప్రపంచం లోనే ఎత్తైన రైలు వంతెన చీనాబ్ వంతెన నిర్మాణం,130 ప్రపంచ స్థాయి వందే భారత్ రైళ్లు అదేవిధంగా అమృత్ భారత్ రైల్వే పథకం క్రింద 1300 రేల్వే స్టేషన్ల పునరాభివృద్ధి చేశారన్నారు, అదేవిధంగా 7 కొత్త ఐ ఐ టి లు, 8 కొత్త ఐ ఐ ఎం లు, 16 కొత్త ఎయిమ్స్ లు నిర్మించారని, 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించడం, 5 నుండి 23 నగరాల కు మెట్రో రైళ్ల విస్తిరణ (248 కిలోమీటర్ల నుండి – 1000 కిలోమీటర్లు చేశారన్నారు, మహిళ సాధికారతకు 52.5 కోట్ల ముద్ర రుణాలు,90 లక్షల పైన స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు,10 కోట్ల గ్రామీణ మహిళలు స్వయం సంవృద్ధిగా ఎదగటానికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు, 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్స్ ,10 కోట్లకు పైగా ఉజ్వల పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు,15.6 కోట్ల కుటుంబాలకు మంచి నీటి పంపు కనెక్షన్లు కల్పించారని, జాతీయ రహదారులు 9100 నుండి 1,46 లక్షల కిలోమీటర్లకు నిర్మించారని, రోడ్డు రవాణా కు జాతీయ రహదారు లకు బడ్జెట్ లో 570 శాతం పెంపుదల చేయడం, హిందువుల 500 ల సంవత్సరాల కళ అయోధ్య రామమందిరం ను నిర్మించడం, దేశం నుండి తరలించబడ్డ 642 కళ ఖండాలను తిరిగి మన దేశానికి తిరిగి తీసుకురావడం, 740 కి పైగా నేరుగా కేంద్ర రంగ పథకాలు , 65 కి పైగా కేంద్ర ప్రయోజన పథకాలు మోడీ నాయకత్వం లో అమలు అవుతున్నాయి అని అన్నారు ,కేంద్ర పథకాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి బొమ్మలు వేసుకొని ప్రచారం చేసుకుంటుందన్నారు, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం లో కూడ డబుల్ ఇంజెన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా పోలిశెట్టి అన్నారు ,ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు,దాసరి రమేష్,సర్దార్ సురేష్ ,బత్తుల వెంకటేశ్వర్లు,భట్టు నరేష్, గుండు రాజు,మాదారపు లక్ష్మణ్,మాలోత్ ప్రశాంత్,కేసరి గిరి గౌడ్, ఎస్.కె ,నాగూర్ మీరా,మోహన్ రావు, కిట్టు, విజయ్, రాంబాబు, శేఖర్, రమేష్, రుద్ర, కిరణ్,సత్యం లు పాల్గొన్నారు

# ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఉన్నటువంటి ఓపి రిజిస్టర్ను పరిశీలించి అభినందించారు. ల్యాబ్ రూమ్, మందుల గది, డెలివరీ రూమ్, ఓపి రూమ్, ఆసుపత్రి చుట్టూ పరిసర ప్రాంతాలు , టాయిలెట్స్ వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కల నాటి సంరక్షణ చేపట్టాలని సూచించారు. మందులు కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై ఆయన డాక్టర్ లక్ష్మీ సాహితిని సిబ్బందిని అభినందించారు. అనంతరం మీటింగ్ హాల్లో హాస్పిటల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా ఆశ వర్కర్ నుండి హెల్త్ మెడికల్ ఆఫీసర్ వరకు ఒకరికి ఒకరు కోఆర్డినేట్ చేసుకొని వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ శాతం పెంచాలని, గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేవిధంగా చూడాలని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్యాలను ప్రతినిత్యం గమనిస్తూ ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరిస్తూ నిత్యం అందుబాటులో ఉండే ఆశ వర్కర్లను, ఏఎన్ఎం లను అభినందిస్తూ బాధ్యత సేవగా చేసే విధంగా మెలగాలని సూచనలు అందించారు. వైద్యశాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, కొత్తగూడెం డిప్యూటీ డిఎంహెచ్ఓ జయలక్ష్మి, భద్రాచలం డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, ఎన్ సి డి పిఓ మధువరన్, జిల్లా టీవీ ప్రోగ్రాం ఆఫీసర్ పుల్లారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లక్ష్మి సాహితి, ఆయుర్వేద డాక్టర్ జయ, హెచ్ వి లు రమణ, వెంకట నరసింహ, ఆసుపత్రి సిబ్బంది జితూ నాయక్, జై బాబు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

- అంతర్జాతీయ ఒలంపిక్ డేను విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలోఒలంపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 14, ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం జూన్ 23 న అట్టహాసంగా నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 18 నుండి 23 వరకు ఒలంపిక్ దినోత్సవ రన్ అశ్వరావుపేట నియోజకవర్గం నుండి మొదలుకొని కొత్తగూడెం నియోజకవర్గంలో ముగుస్తుందని అన్నారు, ఒలంపిక్ దినోత్సవం లో నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఒలంపిక్ దినోత్సవ రన్ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఒలంపిక్ డే రన్ విజయవంతం చేయడం కోసం క్రీడాకారులు, క్రీడాభిమానులు, వివిధ క్రీడా సంఘ నాయకులు, కోచ్ లు, పుర ప్రముఖులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు , అనంతరం ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్, టి పి సి సి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్, వైస్ ప్రెసిడెంట్లు వై వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆది నారాయణ, కోశాధికారి శ్రీధర్, కాశి హుస్సేన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ జగదీష్ కుమార్



**పాల్వంచ(రూరల్), జూన్ 14,ప్రజా జ్యోతి :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాండురంగాపురం తండా మాజీ సర్పంచ్ అజ్మీర జగదీష్ కుమార్ ను కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు.శనివారం పాల్వంచ మండలం పరిధి పాండురంగపురం తండ లోని జగదీష్ స్వగృహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఆయనను పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి,ఇస్లావత్ లాలు, మార్గం అంకయ్య, బానోతు జేబ్రులాల్,బానోతు ప్రేమ్, బానోతు కుమార్,ఇట్టబోయిన రాము, బానోత్ ప్రసాద్, భూక్యా హరియా,పులి సత్యనారాయణ,సందు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా టీచర్ మంగీలాల్ కు నివాళులు అర్పించిన : ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,జూన్14, ప్రజాజ్యోతి :** మండలంలోని లచ్చతండ గ్రామానికి చెందిన టీచర్ భానోత్ మంగీలాల్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వచ్చి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, చందర్ సింగ్, భూక్య ఈశ్వర్, భానోత్ మోతిలాల్, బాలాజీ, పుణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం




**పాల్వంచ(రూరల్),జూన్ 14,ప్రజా జ్యోతి:** ప్రభుత్వ, ప్రైవేటు ఐటీలలో 2025 – 2026 సంవత్సరానికి గాను ఐ టి ఐ ప్రవేశాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు గడువు 02/06/2025 నుండి 22/06/2025 వరకు ఉందని పాల్వంచ నీట్స్ ఐటిఐ (అనుబోస్ ఐ టి ఐ )ప్రిన్సిపల్ దేవీలాల్ తెలియజేశారు.చిన్న వయస్సులో ఐ టి ఐ చదివి జెన్ కో, ట్రాన్స్ కో, సింగరేణి,రైల్వే విభాగంలో, కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం చేయాలనుకునే వారికి ఐ టి ఐ చదవడం మంచి అవకా శం. అడ్మిషన్లకై అభ్యర్థులు www.iti.telangana.gov.in అనే వెబ్ సైటు నం దు ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత అయ్యి 01/06/2025 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. నీట్స్ ఐటిఐ నందు ఎలక్ట్రిషన్–80, ఫిట్టర్–40సిట్లు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు 8985848939 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## వికసిత్ భారత్ 2047 భాగంగా లక్ష్మీదేవి పల్లి మండలంలో మండల కార్యకర్తల సమావేశం




**లక్ష్మీదేవి పల్లి, జూన్ 14, ప్రజాజ్యోతి :** భారత ప్రధాని 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలను కార్యకర్తలకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు ముఖ్య నాయకులకు వివరిస్తూ మండలాధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్రీనగర్ గ్రామపంచాయతీ నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పైడిపాటి రవీందర్, మండల ఇంచార్జ్ కొడుకు శ్రీధర్ యాదవ్, సీనియర్ నాయకులు చారి హాజరైనారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ భారతదేశం గతంలో ఉన్న కాంగ్రెస్ 50 సంవత్సరాలు పరిపాలించిన లేని అభివృద్ధిని 11 సంవత్సరాల లో గౌరవ నరేంద్ర మోడీ గారి సాధించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనే నాలుగవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు, మేక్ ఇన్ ఇండియా,స్టాండప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, బేటి పడావో బేటి బచావో, రైల్వేలను సమృద్ధిగా అభివృద్ధి చేస్తూ భారతదేశంలో ప్రపంచ చిత్రపటంలో అగ్రగామిగా నిలిపే ప్రయత్నంలో భాగంగా దేశ ప్రజలుగా మనమందరం సహకరించాలని అన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యుడు పైడిపాటి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే అని అన్నారు మండల ఇన్చార్జి గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ మాలోత్ గాంధీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలంలో పార్టీ చాలా బాగా ముందుకు వెళుతుందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా విజయం భారతీయ జనతా పార్టీ సాధిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెడ్డెం నవీన్ వెంకన్న ధనలక్ష్మి కవిత అరుణ సంపత్ కుమార్ మహిళా కార్యకర్తలు నాయకులు మరియు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా అథారిటీ సభ్యులు నియమితులైన:బాదర్ల జోషి కుమార్



**పాల్వంచ(రూరల్ ),జూన్ 14,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్ గా జగన్నాథపురం గ్రామస్తుడైన బాదర్ల జోషి కుమార్ నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా రవాణా అథారిటీ సభ్యులు బాదర్ల జోషి కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ప్రభుత్వం నుండి వచ్చిన జీవో కాపీని అందజేసి ప్రోటోకాల్ పాటించాల్సిందిగా కోరారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెళ్లిరోజు శుభాకాంక్షలు



**పాల్వంచ (రూరల్), జూన్ 14,ప్రజా జ్యోతి:** పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచ సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజ కార్యక్రమం అలాగే పినపాక సాయి సైదా దర్గా నందు పూజా కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఉపాసన ఇలాంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నరని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి తేజ,బాలాజీ సారయ్య,ఇర్ఫాన్,సందిఫ్, భాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యమైన న్యాయం అందని న్యాయం - సత్వర న్యాయ పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయం

- న్యాయమూర్తి శివ నాయక్




**భద్రాచలం,జూన్ 14,ప్రజాజ్యోతి :** ఆలస్యమైన న్యాయం అందని న్యాయమని – సత్వర న్యాయ పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21దిశగా రాజ్యాంగ స్ఫూర్తితో ఏర్పడిన లోక్ అదాలత్ లు కక్షిదారులు అందరూ ఉపయోగించుకోవాలని భద్రాచలం జ్యూడిషియల్ కోర్టు న్యాయమూర్తి జి.శివనాయక్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్అదాలత్ సందర్భంగా కక్షిదారుల కోసం బార్ అసోసియేషన్ ఎస్బిఐ,దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిహోర ప్యాకెట్లు కార్యక్రమాన్ని శివ నాయక్ ప్రారంభించి, మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లు ఏర్పాటుచేయడం ఎంతో గొప్పవిషయమన్నారు. లోక్అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కుని కేసుల పరిష్కారానికి పాటుపడాలన్నారు.ఒప్పందాల ద్వారా 989,రాజీ ద్వారా 89,బ్యాంక్ పిఎంఎల్ సి ద్వారా 168 మొత్తం 1246 కేసులు పరిష్కారమయ్యాయి.బ్యాంక్ పిఎల్సీ కేసుల ద్వారా కోటి యాభై అయిదు వేల రూపాయలు,సమ్మర్ ట్రయిల్ కేసుల ద్వారా మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల అరువందల రూపాయలు,సిసి కేసుల ద్వారా లక్ష రూపాయాలు వసూళ్లు అయ్యాయి.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ కోటా దేవదానం ,న్యాయవాదులు,కోర్ట్ సిబ్బంది,కోర్ట్ కానిస్టేబుల్స్ ,కక్షిదారులు పాల్గొన్నారు.

## అన్నదానానికి దాతల వితరణ



**భద్రాచలం, జూన్ 14,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి అన్నదానానికి విజయవాడ కస్తూరిబాయి పేట ఎన్టీఆర్ కాలనీకి చెందిన చిన్నబాబు, పుష్పాంజలి దంపతులు శనివారం రూ.1,00,005 వితరణ అందజేశారు. ఈ వితరణను ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న స్వీపర్



**భద్రాచలం, జూన్ 14,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో బస్టాండ్ శుభ్రం చేస్తున్న స్వీపర్ లక్షి నిజాయితీ చాటుకుంది. బస్టాండ్ లో ఓ వ్యక్తి రూ.10వేలు కలిగిన పర్సును పోగొట్టుకోగా అది స్వీపర్ లక్షి కి దొరికింది. ఆ పర్సును స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకు స్వీపర్ ఇచ్చింది. ఆ పర్సు చూడగా రూ.10వేలు నగదు ఉండటంతో పర్సులో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా గుంటూరుకు చెందిన పాలడుగు శివదిగా గుర్తించారు. అతనికి విషయం చెప్పగా పర్సు పోగొట్టుకున్న శివ ఆర్టీసీ బస్టాండ్కు రావడంతో అతనికి స్వీపర్ లక్షి చేతులమీదుగా ఆ పర్సును అందించారు. దీంతో స్వీపర్ను అల్లం నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

- ప్రజాపాలనలో సాకర మౌతున్న సొంతింటి కల
- ఇందిరమ్మ ఇండ్ల బిల్లుపై అపోహలు వద్దు
- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే జారే ల సారధ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్,
- నాయకులు బత్తుల అంజి





**ములకలపల్లి ,జూన్ 14 ,ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజాపాలన లోనే పేదవారి సొంతింటి కల సహరమౌతుందని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, జిల్లా నాయకులు బత్తుల అంజి అన్నారు. శనివారం మండలంలోని సీతారాంపురం పంచాయితీ లోని అన్నారం, పాతూరు గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లోనే సాధ్యమవుతుందని అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిర ఇండ్లు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇంటి బిల్లులపై వస్తున్న పుకార్లు ఎవరు నమ్మవద్దని గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులు క్రితం సుమారు 100 కోట్ల రూపాయలు బిల్లులు మంజూరు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, మండల కాంగ్రెస్ నాయకులు కారం సుధీర్ కుమార్, గాడి తిరుపతిరెడ్డి, కుంజా రవి, అంజూమ్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సమిత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , జూన్ 14(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజీ మార్గం



**ఇల్లందు, జూన్ 14, ప్రజాజ్యోతి:** లోక్ అదాలతో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఇల్లందు జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ ను ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీ పడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ అవకాశం ఉండదని, కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజీ చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండవన్నారు. కోర్టు కు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని, కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి కక్షిదారులకు మొక్కలను పంపిణి చేశారు. ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్. వెంక టేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, కోర్టు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ కారం సుదీర్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే జారె







**ములకలపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుదీర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సుదీర్ అభిమానుల ఆధ్వర్యంలో, మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నల్లముడి, సీతాయిగూడెం, పూసుగూడెం, జగన్నాధపురం ప్రధాన కూడలి లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జగన్నాధపురం ప్రధాన కూడలి లో జరిగిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని సుదీర్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, జిల్లా నాయకులు, బత్తుల అంజి, నాయకులు అనుమాల సత్యనారాయణ, బాల అప్పారావు, శనగపాటి రవి, గాదె తిరుపతి రెడ్డి, పిడియాల బుజ్జిబాబు, అనుమోలు నర్సింహారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమీత్, అజిజ్, కౌలూరి ప్రసాద్, పుచ్చకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.